TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 169 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.13.01.2026 పేజీలు : 8,

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## జిల్లాల పునర్విభజనకు కమిటీ



హైదరాబాద్ : జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయనీ, వాటి పునర్విభజన కోసం త్వరలో రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సెంట్రల్ అసోసియేషన్– 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్టు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం ప్రకటించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అన్నీ రాజకీయ పార్టీలతో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామని వివరించారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది రాష్ట్రాన్ని నడపలేరనీ, 10.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని సీఎం అన్నారు.

మనమంతా ఒకే కుటుంబమనీ, వేర్వేరు కాదని వ్యాఖ్యానించారు. తాను ఇప్పటివరకు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని చెప్పారు. ఉద్యోగులే మా ప్రభుత్వ సారధులు, వారధులని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ. కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించామని, ఇందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ. 12 వేల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయనీ, పన్ను వసూళ్లల్లో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయని, పన్నులు పెంచాల్సిన అవసరం లేదని, సరిగ్గా వసూళు చేస్తే చాలని అభిప్రా యపడ్డారు. సంఘాల నాయకులు ప్రభుత్వంతో కుమ్మక్క య్యారని అనుకుంటున్నారని చెబుతున్నారని వివరించారు. మనమంతా ఒకే కుటుంబమనీ, కుటుంబంలో కుమ్మక్కులు ఏముంటాయని అన్నారు.

ఉమ్మడి కుటుంబంలో కలిసుంటే చూడలేనివారు, కడుపులో విషం పెట్టుకునే వారు ఎప్పుడూ ఉంటారని తెలిపారు. ఒక శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉండి అసెంబ్లీకి మారీచుడు లాంటి వాళ్లను పంపిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పుల భారాన్ని మాపై మోపిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లనీ, కానీ ప్రతినెలా రూ.22 వేల కోట్లు అప్పులకు చెల్లించాల్సి వస్తున్నదని వివరించారు. సగటు మధ్యతరగతి వ్యక్తి గౌరవంగా కుటుంబాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో ప్రభుత్వానిది కూడా అదే పరిస్థితి అని అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గెజిటెడ్ ఆఫీసర్ల కోసం కార్యాలయం నిర్మాణానికి సహకరిస్తామన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందిద్దామనీ, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.

## సంక్రాంతి నేపథ్యంలో పట్నం.. పల్లెబాట



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలంతా స్వస్థలాల బాట పట్టారు. కుటుంబ సమేతంగా ఊళ్లకు ప్రయాణమవుతున్నారు. ఆర్టీసీ, ప్రయివేట్ బస్సులు, రైళ్లు, సొంత వాహనాల్లో పల్లెలకు చేరుకుంటున్నారు. దీంతో రహదారులు, ప్రయాణ ప్రాంగణాలు రద్దీగా మారుతున్నాయి. అయితే ఈ రద్దీకి తగ్గటుగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయలేదని ప్రయాణికులు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక బస్సులు, రైళ్లు ఏర్పాటు

సంక్రాంతికి ఊళ్లకు వెళ్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆర్టీసీ 6,430 ప్రత్యేక బస్సులను, దక్షిణ మధ్య రైల్వే 160 ప్రత్యేక రైళ్లను నడిపిస్తోంది. హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు దాదాపు వెయ్యికిపైగా ప్రయివేట్ బస్సులను నడిపిస్తున్నారు. వీటిలో పాటు క్యాబ్‌లకు కూడా భారీగా డిమాండ్ ఏర్పడింది. చాలామంది ప్రజలు తమ సొంత వాహనాల్లో సొంతూళ్లకు వెళ్తున్నారు.

కొన్ని ప్రధాన పాయింట్లలలో రద్దీగా

టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల కొద్దీ వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. ఆర్టీసీ బస్సులకు టోల్ ప్లాజాల వద్ద ప్రత్యేక లైన్లను కేటాయించడంతో అవి సులభంగా వెళు న్నాయి. టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరినప్పుడు సిబ్బంది వాహనాల వద్దకు వచ్చి ఫాస్టాగ్‌ను స్కాన్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రధాన బస్ స్టేషన్లు ఎంజీబీఎస్, జేబీఎస్‌తోపాటు ప్రధాన పాయింట్లు కూడా ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నాయి. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్‌లు కిటకిటలాడుతున్నాయి.

సరిపోని ఆర్టీసీ బస్సులౌ ప్రజల ఇబ్బందులు

ఆర్టీసీ బస్సులు సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగ సెలవుల్లో విశాఖ, విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళం, బెంగళూరు, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు తదితర ప్రాంతాలకు వెళ్లేవారు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

## హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుంది - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రతి ఒక్క పోలీసు హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా ఉండాలని సూచన.
రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ
పట్టణంలోని పురవీధుల గుండా కొనసాగి వాహన నియమాలపై, రోడ్డు నియమాలపై అవగాహన.
రోడ్డు ప్రమాదాలు ప్రాణాంతకం కాకుండా, ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
ఈ సంవత్సరం 20% రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం.
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీటు బెల్టు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే, ప్రమాదాల నివారణ సాధ్యం.
రానున్న రోజుల్లో రోడ్డు భద్రతపై పలు అవగాహన కార్యక్రమాల నిర్వహణ.
రాష్ట్ర వ్యాప్తంగా "అరైవ్ అలైమ నూతన రోడ్డు భద్రతా కార్యక్రమం ప్రారంభం.
పాల్గొన్న 200 మంది ద్విచక్ర వాహనదారులు
జిల్లాలో ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల మండలాల వారిగా బైక్ ర్యాలీ ల నిర్వహణ.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి– హెల్మెట్ యొక్క ప్రాధాన్యతన తెలియజేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా బైక్ ర్యాలీలను నిర్వహించి, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనుకోని సందర్భంలో ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాపాయం లేకుండా హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద కు ఆపద ఏర్పడినప్పుడు, కుటుంబ భవిష్యత్తు అయోమయంలో పడుతుందని తెలిపారు. పోలీసులు హెల్మెట్ ధరించాలని ప్రోత్సహించేది ప్రజల రక్షణ భద్రత లో భాగంగానే అని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి సారథ్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ నియమాలపై, హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వినాయక్ చౌక్, దేవి చందు చౌక్, గాంధీ చౌక్,అంబేద్కర్ చౌక్, గర్ల్స్ హై స్కూల్, బస్ స్టాండ్, కలెక్టర్ చౌరస్తాకు చేరుకొని పూర్తయింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి పాల్గొనడం జరిగింది. ఈ సంవత్సరం రోడ్ సేఫ్టీ క్లబ్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందని. జిల్లా వ్యాప్తంగా 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ నూతన ప్రణాళికను అవలంబిస్తూ ప్రమాదాల నివారణకై కృషి చేస్తుందని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయకుండా, మైనర్లు వాహనం నడపకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా యువత ట్రిపుల్ రైడింగ్ లు, రాష్ డ్రైవింగ్, రేసింగ్ లు లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఈ మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర డిజిపి ద్వారా "అరైవ్ అలైమ అనే పేరుతో రోడ్డు భద్రతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కర్ర స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్ ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్, టీజీఎస్పీ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్, ప్రజలు యువత పాల్గొని విజయవంతం చేశారు.

## బుద్ధ విహార్ భూమి ఖాబ్జా

### చేసేన వారి పై చట్ట రీత్యా చైర్య తీసుకోవాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బుద్దా అంబెడ్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమీటీ సభ్యులు



తాండూర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దళిత సంఘం నాయకులు





బుద్ధ విహార్ భూమిని అక్రమంగా కబ్జా చేసిన తీర్మాన పత్రం

నిర్మల్ జిల్లా తానూరు జనవరి 12 అమృత్ తెలంగాణ తానూర్ మండలం, బొంద్రట్ గ్రామంలో గల ఎస్సి వాడ నీళ్ల బావి స్థలంను మూత పడటంతో, గత కొన్ని సంవత్సరాల నుండి ఎస్సి సామాజిక ప్రజలు వాడుకోవడంతో, అ భూమిని బుద్ధ విహార్ కొరకు గ్రామ పంచాయతీ సభ్యులు గ్రామ సభ నిర్వహించి 2023 జూన్ నెలలో తీర్మానం పాస్ చేసి బుద్ధ విహార్ స్థలాన్ని కేటాయించి, ఎస్సి సమాజ ప్రజలకు తీర్మానం సర్టిఫికెట్ ఇవ్వగ, ఇప్పుడు ఎన్నుకోబడ్డ సర్పంచ్ మరియు సెక్రటరీ ఈ భూమి మీకు ఇవ్వము అంటూ, ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే, గ్రామపంచాయతీ సభ్యులు అన్యాయంగా అక్రమంగా, ఆ భూమి పైన సెక్రటరీ ద్వారా అంగన్వాడీ భూమి గా ప్రకటిస్తూ ఖాబ్జా చేసే ప్రయత్నం చేసిన, వారిపై చట్ట పరమైన చైర్య తీసుకోని, మా భూమి మాకు కేటాయించి మాకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ బొంద్రాట్ గ్రామ ప్రజలు మరియు బుద్దా అంబెడ్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమ్ ఫైనాన్స్ సొసైటీ సభ్యులు, సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,, నారాయణ వాగ్మారె, న్యాయవాది దేవిదాస్ హస్డే, గిరిధర్ జంగ్మె, గంగాధర్ జాడే, రాజారాం దాసరి, లక్ష్మణ్ హోట్టేరావు, శంకర్ ధగె, గజఘటే గంగాధర్, రాహుల్ సొంకాంబ్లె, గజాఘటే మనోహర్, లోఖండే పంచాశిలా, గజఘూటే సాగర్ బాయి బౌద్ధ మహిళలు పురుషులు పాల్గొన్నారు

## యువతలిస్వామి వివేకానందలిను ఆదర్శంగా తీసు కోవాలి బిజెపల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా జనవరి 12 అమృత్ తెలంగాణ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రజలకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని వివేకానంద చౌక్ లో గల స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, డా. మల్లికార్జున్ రెడ్డి, ముత్యం రెడ్డి, అచ్యుత్ రావ్ , పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, ఏడిపెల్లి నరేందర్, పట్టణ బీజేపీ నాయకులు అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్,



సుధాకర్, అనుముల శ్రవణ్ తో పాటు ణూూ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం: పోష్ చట్టంపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్



పో ష్ చట్టం పుస్తకాన్ని అధికారులతో ఆవిష్కరిస్తున్న జిల్లా అదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రతి మహిళకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే పోష్ చట్టం ఉద్దేశమని, ఈ చట్టం పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధం, పరిష్కారం, పోష్ చట్టం (గూూాం ూాష్) అమలుపై జిల్లా మహిళా, శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ పోష్ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇళ్లలో, ఇతర పనిచేసే మహిళలకు లైంగిక వేధింపుల నుండి రక్షణ లభిస్తుందన్నారు. ప్రతి సంస్థలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి నోటీస్ బోర్డులో ఉంచాలని, ఉద్యోగులకు ఈ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలనీ అన్నారు. ఈ కమిటీని ఏర్పాటు చేయకపోయినా లేదా చట్టాన్ని పాటించకపోయినా యజమానికి రూ. 50 వేల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. బాధితులు లైంగిక వేధింపులు జరిగిన నాటి నుండి 3 నెలల లోపు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చనీ, విచారణను 90 రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ పోర్టల్ https:// shebox.wcd.gov.in ద్వారా బాధితులు నేరుగా తమ ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చనీ అన్నారు. జిల్లాలో అంతర్గత కమిటీ లేని సంస్థల కోసం అసంఘటిత రంగ కార్మికుల కోసం "లోకల్ కమిటీ" అందుబాటులో ఉందనీ, మహిళలు తమ సమస్యల పరిష్కారానికి 181 ఉమెన్ హెల్ప్‌లైన్‌ను సైతం ఆశ్రయించవచ్చని తెలిపారు. అనంతరం పోష్ చట్టం పుస్తకాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 83 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ,=ఖూ స్రవంతి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు ప్రణామ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## వయోవృద్ధుల సంరక్షణ మనందరి బాధ్యత: ఎమ్మెల్యే పాయల్ శంకర్







అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి "ప్రణాము సేవలను వయోవృద్ధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ క్వార్టర్స్ లైన్‌లో ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ముందుగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం బాల బరోసా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వామి వివేకానంద సూచనల మేరకు ప్రతి యువకుడు తమ తల్లిదండ్రులను, వయోవృద్ధులను అప్యాయంగా చూసుకోవాలని, వారి పట్ల బాధ్యత కలిగి ఉండాలని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవల వృద్ధుల కోసం ఒక ఆశ్రమాన్ని కూడా ప్రారంభించామని తెలిపారు. వయోవృద్ధుల రక్షణ చట్టం ప్రకారం వారి సమస్యల పరిష్కారానికి ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్స్, కలెక్టర్ స్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్స్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారం, వారికి ఆసరా కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జడ్పీ క్వార్టర్స్ లైన్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో వయోవృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, ఇక్కడ సమయాన్ని గడుపుతూ తోటి వయోవృద్ధులతో ఆనందంగా గడపడానికి ఇది చక్కటి వేదికగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన వయోవృద్ధులందరూ ఈ కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో వయోవృద్ధుల పాత్ర ఎంతో కీలకమని, వారి అనుభవాలు భావితరాలకు మార్గదర్శకమని అన్నారు. సమాజానికి విశేష సేవలు అందించి, తమ జీవితాన్ని పిల్లల భవిష్యత్తు కోసం అంకితం చేసిన వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి మనోవేదనలను ప్రభుత్వం ప్రత్యక్షంగా గుర్తించి ప్రణామ్ డే కేర్ సెంటర్ వంటి బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. వయోవృద్ధులు ప్రశాంతంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో వృద్ధుల సౌకర్యార్థం షెడ్ అవసరమని వయోవృద్ధులు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి షెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.


అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను పరిశీలించి, వయోవృద్ధులతో కొంతసేపు క్రీడల్లో పాల్గొని మమేకమయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డీఆర్డీఓ రవీందర్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవిదాస్ దేశ్‌పాండే, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి:

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు






వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలో ముందువరుసలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. జిల్లాల వారీగా స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులపై తరచూ సమీక్షలు చేపట్టి, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇవ్వాలని, తగినంత సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదో పరిశీలించాలని తెలిపారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫోటో ఎలక్టోరల్ జాబితాలు, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లు సీఎస్‌కు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఆదిలాబాదు, బోథ్ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి భూ సేకరణ సమస్యలు లేవని, ఇప్పటికే సంబంధిత శాఖలకు భూములు అప్పగించామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. టీజీడబ్ల్యూఈఐడీసీ ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబంధించిన అగ్రిమెంట్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతి వారం ఆన్‌లైన్ మానిటరింగ్, ప్రతి నెల క్షేత్ర స్థాయి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా






రిబ్బన్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పోటీ ప్రపంచంలో యువత మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో ఎఇడఅ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్' (ఒయాఐ) నూతన శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో 'టాస్క్' (ఒయాఐ) ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులలో ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని, ?అలాగే, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, ఎస్బిఐ ఆర్‌ఎం రామచంద్ర రావు, ఎల్డియం ఉత్పల్ కుమార్, టాస్క్ అధికారులు శ్రీకాంత్ సిన్హా, రాఘవేందర్ రెడ్డి, సావీన్ రెడ్డి, బోధన సిబ్బంది, ఇతర అధికారులు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్..



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండలంలోని (నవేగం) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇంగోలే (ప్రవీణ్ పెద్దమ్మ) ఇంగోలి సావిత్రబాయి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు వారి వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా,బోరిగాం సర్పంచ్ ఆసిఫ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుకారం,ఏక్ నాథ్, ప్రవీణ్ రెడ్డి, జాహిద్,శివాజీ, బద్దం పోతారెడ్డి, ఎండి సద్దాం, సాయి ప్రసాద్,లక్ష్మణ్, పరమేశ్వర్, కేశవ్ కేంద్రీ,ఆనంద్ రావు, కేంద్రీ ,రామ్ లక్ష్మణ్, మౌలానా, షఫీ హైమద్ తదితరులు పాల్గొన్నారు.లి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.






వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకుముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిద్దంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెూదాలవారీగా ఎన్నికల సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

### ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశం హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ముఖ్యమంత్రి పర్యటన – అధికారులకు దిశానిర్దేశం:

త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'అటల్ పెన్షన్ యోజన' (ఏపీవై) అమలులో జిల్లా 107 శాతం నమోదు సాధించినందుకు గాను, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ను కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం, జిల్లా అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని



ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.


## స్వామి వివేకానందుని ఆశయాలు యువతకు ఆదర్శం కావాలి.

మల్లాపూర్ అమృత్ తెలంగాణ జనవరి 12 మల్లాపూర్ మండలం మొగిలిపేట లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానందుని జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆయన విగ్రహానికి మొగిలిపేట సర్పంచ్ కళారమేష్ తో పాటు విడిసి సభ్యులు వంగ శ్రీనివాస్ , మెండె అశోక్,కాంగ్రెస్ నాయకులు ఎం డి మహబూబ్ ఖాన్, వర్ద సురేష్,గంధం రాజేంధర్,కరోబార్ గోల్కొండ పవన్ ,వార్డు సభ్యులు దండవేని సోమరాజు, జంగ ప్రణయ్,బీజేపీ నాయకులు ,పలు యువజన సంఘాలు పాల్గొని పూలమాలలు వేశారు. సర్పంచ్ తో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు తన ప్రసంగాల ద్వారా యోగ ,వేదాంతశాస్త్రాలను ,హిందూ మత ధర్మ విలువలను చాటిచెప్పి భారత జాతిని జాగృతి చేశారన్నారు కుల,మత జాతి బేధాలు లేకుండా విద్యవ్యాప్తి సమానత్వం తో పాటు,మనవతా విలువను బోధించారన్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రాశ్చాత్య దేశాలలో కూడా తన ఉపన్యాసాల ద్వారా హిందూ మత విలువలను చాటిచెప్పారని ఆయన ఆశయాలను అవలంబిస్తూ నేటి యువత సక్రమమైన మార్గంలో నడవాలని,ఆయన జన్మ దినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిదిని ఆసుపత్రిలో చేరిన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

### 16 మందికి రూ. 4,45,500/- చెక్కులు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెక్కులను అందజేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నెరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు నియోజకవర్గంలో ఆయా మండలాల్లోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఇచ్చొడ మండలంలోని కామగిరి గ్రామానికి చెందిన కాతం రమణ రెడ్డి గారికి రూ. 60,000/-, తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన పెందూర్ రమ రూ. 40,500/- బోథ్ కి చెందిన బొడ్డు నవీన్ రూ. 21,000/- , బోథ్ మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన వరగంటి గంగాధర్ రూ. 33,000/-, బోథ్ కి చెందిన సాయిని వనిత గారికి రూ. 9,000/-, బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామానికి చెందిన రూ. నల్వల రమేష్ రూ. 5,500/-, బోథ్ కి చెందిన చంద్రమెహన్ గారికి రూ. 27,000/-, మంజరి నారాయణమ్మ గారి రూ. 60,000/-, రుయ్యాడి గ్రామానికి చెందిన పెందూర్ రమ రూ. 54,000/-, నెరడిగొండ మండలంలోని బొరిగామ కి చెందిన రాథోడ్ అరుణ్ జ్యోతి గారికి రూ. 21,000/-, బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి బి గ్రామానికి చెందిన రాథోడ్ ఉమ శ్రీ రూ. 17,000/-, చందునాయక్ తాండ కి చెందిన చౌహాన్ స్వప్న రూ. 22,500/-, ఇచ్చొడ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన షేక్ షకీల్ రూ. 17,500/-, నర్సాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ మహేందర్ గారికి రూ. 33,500/-, జామిడి గ్రామానికి చెందిన రూ. రాధ హత్మోడే రూ. 15,000/- తాంసి మండలంలోని గిరిగావ్ గ్రామానికి చెందిన అదే శ్యామల రూ. 9,000/- ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రెడ్డి హాస్టల్ విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ



బ్యాగును అందిస్తున్న రెడ్డి సంఘం నాయకులు దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ Transpacific immigration Services సంస్థ డైరెక్టర్స్ నాగేందర్ రెడ్డి, వివేక్ రెడ్డి రోహిత్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ గంగా రెడ్డి వారి సహకారంతో, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ ను సందర్శించి రెడ్డి హాస్టల్లో ఉచితంగా వసతి సౌకర్యం కల్పించడం హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో నే చూశానని, ఆదిలాబాద్ జిల్లాను ఆదర్శంగా తీసుకొని మిగతా జిల్లాల రెడ్డి బంధువులు కూడా ఈ విధంగా రెడ్డి బంధువులలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చదువుకొరకు చేయూతనందిస్తే మంచిదని తెలిపారు. అంతేకాకుండా రెడ్డి హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులందరికీ బ్లాంకెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ విజయ డైరీ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ లోక భూమా రెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు, రెడ్డి హాస్టల్ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

### కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముధోల్ ఇన్చార్జ్ నారాయణరావు పటేల్.....

నిర్మల్ జిల్లా ముధోల్: జనవరి13 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిది ఒక వరంగా ఉందని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణ రావు పాటేల్ తెలిపారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అష్ట గ్రామంకి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయబడింది. జరిగింది లబ్ధిదారులు

ఇంటెంక పోతన్న: ?31,500

దొమ్మనోళ్ల ముత్యం: ?22,000

ఆకుల రవిలత: ?12,000

బోస్లే నారాయణ రావు పాటిల్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు వైద్య చికిత్సల కోసం ఇబ్బంది పడకూడదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ నిధులను త్వరితగతిన విడుదల చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.





సీఎం సాయి నిధి చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ కార్యక్రమంలో ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగ రెడ్డి, అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, లోలం మురళి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల బాధ్యత రాహిత్యం. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి.





విలేకరుల సమావేశాలు మాట్లాడుతున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 12: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మున్సిపల అధికారులు పూర్తిగా బాధ్యత రాహిత్యం గా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ల లో 16 మంది కమిషనర్లు మారడం,ఎనిమిది మంది జైలు పాలు కావడం, తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారత దేశంలోనే జరిగిన సందర్భం లేదు అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరం.జగిత్యాలలో,నిర్మాణాలు,అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాల పై చర్యలు చేపట్టడం మునిసిపల్ అధికారుల బాధ్యతనా కాదా,మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోర్టు మున్సిపల్ అధికారులకు సూచించినా చర్యలు లేవు.సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉంది. అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు ఉందా లేదా అని ప్రశ్నించారు.అక్టోబర్ 14న కలెక్టర్ కు లేఖా రాయడంతో 29 నవంబర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన అనుమతులకు భిన్నంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు వాటి పైచర్యలు తీసుకోవడం లేదు. సీ ఏం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారు.ప్రభుత్వం మారిన తర్వాత కూడా మార్పు రాకపోవడంతో అధికారుల బాధ్యతరాహిత్యం ప్రభావం ప్రభుత్వం పై పడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ కింద జగిత్యాల పట్టణానికి నిధులు మంజూరు చేసింది.ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్ళే 60 ఫీట్ల రోడ్డుకు కనీసం 60 మార్కింగ్ కూడా ఇవ్వలేదు ధర్మ సముద్రం నుండి వచ్చే నీరు ఓవర్ఫ్లో అయి చింతకుంట కు చేరుతుంది.వంతెన నిర్మాణం చేస్తే మినహా రోడ్డు నిలిచే పరిస్థితి లేదు .మున్సిపల్ అధికారులు 3.60 కోట్లు బీటీ రోడ్డు వేస్తున్నట్లు అంచనా రూపొందించడం ఆశ్చర్యం కలిగిస్తుంది.అధికారులు సి సి రోడ్డు వేసే చోట.. బీ టి రోడ్డు వేస్తున్నారు.. బీ టి రోడ్డు వేసే చోట సీ సీ రోడ్డు వేస్తున్నారు అన్నారు మున్సిపల్ నోడల్ ఏజెన్సీ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకోవాలి.ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు లో నడి రోడ్డు పై నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారులకు కళ్ళు కనపడుతలేవా. దీనికి టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులు.. కాదా అని నిలదీశారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలకు శ్రీకారం...

## ఆటో,టాటామ్యాజిక్ , గూడ్స్ వాహన డ్రైవర్లతో పాటు షాపుల్లో పనిచేసే చిన్న కార్మికులకు భీమా.. కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్...





కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి 12 కోరుట్ల నియోజకవర్గ పరిదియైన మల్లాపూర్ , మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం ,కోరుట్ల మండలాలైన చుట్టూ ప్రక్కన గ్రామాల్లో నడుపుతున్న ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్ వాహన డ్రైవర్లతో పాటు షాపుల్లో పని చేసే చిన్నకార్మికులకు కూడా తన స్వంత ఖర్చులతో భీమా చేయిస్తానని,అంతే కాకుండా అనారోగ్యం పాలైన ప్రతి ఆటో కార్మికునికి కరీంనగర్ చల్మెడ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని ఆటో కార్మికులందరిని ఒక గ్రూపుగా ఏర్పాటుచేసి వారికి హెల్త్ కార్డులతో పాటు , ఇన్స్యూరెన్స్ కార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు కూడా అందిస్తామని కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ ప్రకటించారు.వివరాల్లోకెళితే 2023 లో కాంగ్రెస్ తన మానిపేస్టో లో అమలు కానీ హామీలిచ్చి ఇదే మాకు ఇదే భగవద్గీత,ఇదే ఖురాన్,ఇదే బైబిల్ అని నమ్మబలికి ఆటో డ్రైవర్లకు ఏడాదికి పన్నెండు వేలు ఇస్తానని చెప్పి అధికారంలోకొచ్చి ఏది సరిగా అమలుపర్చక ఘోరంగా విఫలం అయిందని ,ముఖ్యంగా ఉచితబస్సు స్కీం వలన ఆటోలు సరిగా నడవక ఇంటి కిరాయిలు సరిగా కట్టుకోలేక , ఇఎంఐ ల వలన ఇబ్బంది పడుతూ, పిల్లల బడి ఫీజులు భారంగా మారి,హాస్పిటల్ కెళితే ఖర్చులు కూడా భరించే శక్తి లేక నానా అవస్థలు పడుతున్న తరుణంలో ఇటువంటి ఆలోచన పురుడుపోసుకుందన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఆటోలకు టాక్స్ కూడా మాఫీ చేసిందని గుర్తుచేశారు.అలాగే చుట్టు ప్రక్కన గ్రామాలనుండి కోరుట్ల,మెట్ పల్లి పట్టణాలకు మెకానిక్, దుకాణ షాపుల్లో యువకులు తమ మోటార్ సైకిల్ల మీద పని చేయడానికి వచ్చే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి కూడా భీమా కల్పించే నిర్ణయం తీసుకున్నామన్నారు అంతే కాకుండా నిరంతరం ప్రజలకోసం పనిచేసే ప్రెస్ మిత్రులందరికీ ఉచితంగా ప్రమాద భీమా అందిస్తామని ప్రకటించారు.తాను తీసుకున్న వినూత్న నిర్ణయానికి ఆటోకార్మికులు ,నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వివేకానంద ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలి




కుభీర్ అమృత్ తెలంగాణ:స్వామి వివేకానంద ఆశయాలను యువత స్పూర్తిగా తీసుకోవాలని ఎంపీడీఓ గంగా సాగర్ రెడ్డి, ఎస్ ఐ కృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కుభీర్ తో పాటు ఫార్డి బీ, సోనారి, గోడపూర్, పల్సి గ్రామంలో వివేకానంద 169 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుభీర్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపీడీఓ గంగా సాగర్ రెడ్డి ఎస్ ఐ కృష్ణ రెడ్డి లు ముఖ్య అతితి గా పాల్గొని స్థానిక సర్పంచ్ కందురు సాయినాథ్. మార్కెట్ కమిటీ చేర్మెన్ కళ్యాణ్ తో కలసి వివేకానంద విగ్రహనికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బషీర్, బీజేపీ మండల అధ్యక్షులు ఏశాల దత్తత్రి, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎనిలా అనిల్ మండల నాయకులు పుప్పల పీరాజీ, విజయ్ కుమార్ వద్నామ్ నగేష్,గంగాధర్, యువకులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎంపి చామల




ఆలేరు అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలోని ప్రఖ్యాత సోమేశ్వర స్వామి ఆలయంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం నాడు ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు.ఆలయ సౌందర్యవర్ధనం

# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.




నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా



ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్‌కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్‌కు జోడీగా రెజీనా కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం



సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందించింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్ 2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com